# పెద్దమ్మ బోనాల జాతర ఆహ్వాన పత్రిక అందజేత...

**ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్**



జగిత్యాల జూన్ 18 (వుదయం ప్రతినిధి) ముదిరాజ్ కుల బాంధవుల ఇంటి దైవం పెద్దమ్మ తల్లి బోనాల జాతర సందర్భంగా గురువారం హుస్నాబాద్ లో నిర్వహించనున్నారు ఇట్టి బోనాల జాతరకు రావాలని కోరుతూ బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ ని మర్యాదపూర్ ఆహ్వాన పత్రికను అందజేశారు ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ కౌన్సర్ పంబాల రాము అధ్యక్షులు నీలం పెద్దులు కంకుణాల గంగరాజం మాజీ అధ్యక్షులు జైనాపురం రాజు కోశాధికారి జగదీష్ కుక్కల భీమయ్య గంగాధర్ లింగం ముదిరాజ్ సంఘ సభ్యులు జైనాపురం భీమయ్య జికూరి రాజేష్ తదితరు పాల్గొన్నారు

# ముఖ్యమంత్రి సహాయనిది చెక్కుల పంపిణీ...

**ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్**




మెట్ పల్లి జూన్ 18 (వుదయం విలేఖరి) మెట్పల్లి పట్టణ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బుధవారం ఇబ్రహీంపట్నం మల్లాపూర్ మండలాలకు సంబంధించిన 10 లక్షల 5 వేల రూపాయల విలువగల 41 ముఖ్యమంత్రి సహాయనిది చెప్పులను స్థానిక నాయకులతో కలిసి లబ్ధిదారులకు అందజేసిన కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ తో పాటు భారత రాష్ట్ర సమితి పార్టీ వివిధ హెూదాల నాయకులు కార్యకర్తలు ముఖ్యమంత్రి సహాయనిధి లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

## నిర్మల్ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి కోరుట్ల పట్టణ బిజెపి నేతలు



కోరుట్ల జూన్ 18 (వుదయం ప్రతినిధి) భారతీయ జనతా పార్టీ కోరుట్ల పట్టణ శాఖ నాయకులు బుధవారం నిర్మల్ నియోజకవర్గ శాసనసభ్యులు సభ్యులు భారతీయ జనతా పార్టీ అసెంబ్లీ ఫ్లోర్ లీడర్ ఏలేటి మహేశ్వర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేసి శాలువాతో సన్మానించారు ఈకార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ కోరుట్ల పట్టణ శాఖ వివిధ హెూదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# రక్త దానం ప్రాణ దానం...




కోరుట్ల జూన్ 18 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కథలపూర్ మండలం చింతకుంట గ్రామానికి చెందిన మూటపెల్లి రాజు అనే యువతికి అత్యవసరంగా రక్తం అవసరం అవ్వగా విషయం తెలుసుకున్న కోరుట్ల సేవాదల్ అధ్యక్షులు పుప్పాల నాగరాజు వెంటనే స్పందించి సమాచారం ఇవ్వగా సేవాదల్ ఉపాధ్యక్షులు వెగ్యారపు అభిషేక్ జగిత్యాల రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ కి వెల్లి తమ రక్తాన్ని 14 వ సారి దానం చేసారు ఈ సందర్భంగా రక్త దానం చేసిన అభిషేక్ ను పేషేంట్ బంధువులు డాక్టర్లు ఆసుపత్రి సిబ్బంది తదితరులు అభినందించారు

# పార్టీ పదవుల కోసం దరఖాస్తుల స్వీకరణ...


**అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ఓబిసి సెల్ కన్వీనర్ కత్తి వెంకటస్వామి**
**ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి జగిత్యాల జిల్లా కో ఆర్డినేటర్ డాక్టర్ అంజన్ కుమార్**
**కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు**
**కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొమిరెడ్డి కరంచంద్**



కోరుట్ల జూన్ 18 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ సినారే కళాభవన్ లో బుధవారం కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా నియోజకవర్గంలోని వివిధ మండలాలు పట్టణాలను గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ వివిధ పదవుల దరఖాస్తు స్వీకరణ కార్యక్రమం చేపట్టారు ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ఓబిసి సెల్ కన్వీనర్ కత్తి వెంకటస్వామి ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి జగిత్యాల జిల్లా కో ఆర్డినేటర్ డాక్టర్ అంజన్ కుమార్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు లు విచ్చేశారు ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ కోసం పని చేసిన కార్యకర్తలకు పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని కావున పదవులు ఆశించే ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా కృషి చేయాలని కోరారు పార్టీ అధికారంలో ఉన్న లేకపోయినా పార్టీ కోసం కష్ట పడి పని చేసిన వారికి పార్టీలో తప్పకుండా గుర్తింపు ఉంటుందన్నారు ఈ కార్యక్రమంలో అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ఓబిసి సెల్ కన్వీనర్ కత్తి వెంకటస్వామి ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి జగిత్యాల జిల్లా కో ఆర్డినేటర్ డాక్టర్ అంజన్ కుమార్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొమిరెడ్డి కరంచంద్ కొమిరెడ్డి విజయ్ ఆజాద్ కాంగ్రెస్ పార్టీ గ్రామాల పట్టణాల మండల వివిధ హెూదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# కళ్యాణ లక్ష్మి షాధి ముబారక్ సీఎంఆర్ చెక్కులు పంపిణీ...

**కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్**



కోరుట్ల జూన్ 18 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ కల్లూర్ రోడ్డు లో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం కోరుట్ల పట్టణ మండలానికి సంబంధించిన 1 కోటి 7 లక్షల 12 వేల 412 రూపాయల విలువ గల 107 కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కలను స్థానిక నాయకులతో కలిసి లబ్ధిదారులకు అందజేశారు అలాగే కోరుట్ల పట్టణ మండలానికి చెందిన 10 లక్షల 54 వేల రూపాయల విలువగల 37 ముఖ్యమంత్రి సహ నిధి చెక్కులను స్థానిక నాయకులతో కలిసి లబ్ధిదారులకు అందించిన కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నోటి దురద అరాచకాల వల్ల రాష్ట్రంలో ఆదాయం తగ్గిందన్నారు 2014 ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాడు నెలకు 4వేల కోట్ల ఉన్న ఆదాయాన్ని భారత రాష్ట్ర సమితి పార్టీ అట్టి ఆదాయాన్ని 18 వేల కోట్లకు వచ్చిందని మళ్లీ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో ఆదాయం తగ్గిందని గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను పూర్తి స్థాయిలో అమలు చేయలేకపోతున్నారన్నారు కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న పథకాలన్నీ మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రవేశపెట్టినవేమన్నారు కానీ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా నెరవేర్చకపోవడం చాలా బాధాకరమన్నారు ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ తో పాటు భారత రాష్ట్ర సమితి పార్టీ కోరుట్ల మండల అధ్యక్షులు దారిశెట్టి రాజేష్ జిల్లా రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు చీటీ వెంకట్రావు నాయకులు ఫహీం భాస్కర్ రెడ్డి కయ్యుం అంజయ్య సందయ్య భారత రాష్ట్ర సమితి పార్టీ నాయకులు కార్యకర్తలు కళ్యాణ్ లక్ష్మి షాదీ ముబారక్ ముఖ్యమంత్రి సహాయనిది లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

# వృద్ధుల కేసుల పరిష్కారానికి టాస్కా కృషి...

**సీనియర్ సిటీజన్స్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్**
**14 వ ప్రపంచ వయోధికులపై వేధింపుల నివారణకు అవగాహన దినోత్సవం...**



కోరుట్ల జూన్ 18 (వుదయం ప్రతినిధి) వయోవృద్ధుల నిరాదరణ కేసుల పరిష్కారం కోసం తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ కృషి చేస్తోందని రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్ అన్నారు తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ కోరుట్ల డివిజన్ శాఖ అధ్యక్షులు పబ్బా శివానందం ఆధ్వర్యంలో అసోసియేషన్ కార్యాలయంలో 14వ ప్రపంచ వయోధికులపై వేధింపుల నివారణకు అవగాహన దినోత్సవం సందర్భంగా సదస్సు నిర్వహించారు. ఈ అవగాహన సందర్భంగా 16 విశిష్ట వయోవృద్ధులను అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్ ను సన్మానించారు అనంతరం హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ తల్లిదండ్రులను నిరాదరణకు గురి చేస్తే 3 నెలలకు పైగా జైలు శిక్ష తో పాటు జరిమానా విధించే వీలుందన్నారు ఈ కార్యక్రమంలో సీనియర్ సిటీజన్స్ కోరుట్ల డివిజన్ అధ్యక్షులు పబ్బా శివానందం వర్కింగ్ ప్రెసిడెంట్ చిలుక గంగారాం కార్యదర్శి గంటేడి రాజ్ మోహన్ కోశాధికారి లక్ష్మీ నారాయణ ఉపాధ్యక్షులు ఎండి సైఫోద్దీన్ సంయుక్త కార్యదర్శి టి రాజయ్య వివిధ మండలాల సీనియర్ సిటీజన్స్ వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే సంజయ్ ని మర్యాదపూర్వకంగా కలిసిన మల్లాపూర్ తాహాసిల్దార్ రమేష్



కోరుట్ల జూన్ 18 (వుదయం ప్రతినిధి) మల్లాపూర్ మండల నూతన తహసిల్దార్ ఇటీవల బాధ్యతలు చేపట్టిన రమేష్ బుధవారం కోరుట్ల పట్టణ కల్లూరు రోడ్డులో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచాన్ని అందజేశారు

# కాంగ్రెస్ పాలనలో మెడికల్ కళాశాలల భవిష్యత్ గందరగోళం...

**పాలన వదిలేసి ప్రతీకార చర్యలతోనే ఈ దుస్థితి...**
**ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కళ్ళు తెరవాలి...**
**జగిత్యాల జిల్లా పరిషత్ తొలి ఛైర్ పర్సన్ దావ వసంత సురేష్**



జగిత్యాల జూన్ 18 (వుదయం ప్రతినిధి) జగిత్యాల మెడికల్ కాలేజీలో మౌలిక వసతులు లేక జాతీయ వైద్య మండలి నోటీసులు జారీ చేయడంతోనే రాష్ట్రంలోని మెడికల్ కళాశాల ల పరిస్థితి గందరగోళంగా మారిందని జగిత్యాల జిల్లా పరిషత్ తాజా మాజీ జడ్పి ఛైర్ పర్సన్ దావ వసంత అన్నారు జగిత్యాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన విలేఖరుల సమావేశంలో మాజీ జడ్పీ ఛైర్పర్సన్ దావ వసంత సురేష్ మాట్లాడారు బిఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో ముందు చూపుతో ప్రారంభించిన ప్రభుత్వ మెడికల్ కాలేజీల భవితవ్యం రేవంత్ రెడ్డి పాలనలో ప్రశ్నార్థకంగా మారిందన్నారు జగిత్యాల జిల్లా మెడికల్ కాలేజ్ కు నోటీసులు రావడం సిగ్గుచేటని అన్నారు జగిత్యాల జిల్లా మెడికల్ కాలేజీ తో పాటు 26 మెడికల్ కాలేజీల్లో నిబంధనలకు అనుగుణంగా సౌకర్యాలు వసతులు లేకపోవడంపై ఈ నెల 18 న ఎన్ ఎమ్ సి ముందు ప్రత్యక్షంగా హాజరుకావాలని హెల్త్ సెక్రటరీ డీఎంఈ కి నోటీసులు ఇవ్వడం ఈ కాంగ్రెస్ ప్రభుత్వం చేతగానితనానికి నిదర్శనమన్నారు 2014లో స్వరాష్ట్రం ఏర్పడ్డ నాటికి తెలంగాణలో ఐదు ప్రభుత్వ 15 ప్రైవేట్ మెడికల్ కాలేజీలు వాటిలో 2850 ఎంబిబిఎస్ సీట్లు మాత్రమే ఉండేవని అన్నారు తెలంగాణ ఏర్పాటు అనంతరం తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఒక్కో జిల్లాకు ఒక్క మెడికల్ కాలేజీ ఏర్పాటు చేయడంతో 2023 అక్టోబర్ నాటికి మొత్తం కళాశాలల సంఖ్య 56 సీట్ల సంఖ్య 8340 కి చేరింది అప్పటికి కెసిఆర్ ప్రభుత్వం మరో 8 మెడికల్ కాలేజ్లు మంజూరు చేయడంతో మొత్తం సీట్ల సంఖ్య 9140 కి చేరిందన్నారు కానీ కెసిఆర్ సంకల్పానికి ఈ కాంగ్రెస్ ప్రభుత్వం తూట్లు పోడుస్తుందని అన్నారు వైద్య కళాశాలలో కనీసం వసతులు కల్పించలేని దుస్థితిలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఉందన్నారు కెసిఆర్ నాయకత్వంలో మొదటి జగిత్యాల మెడికల్ కాలేజ్ కు పర్మిషన్ వచ్చింది ఇవాళ కనీసం కనీస అవసరాలు లేని దుస్థితి ఈ కాంగ్రెస్ ప్రభుత్వం లో ఎందుకు వచ్చింది ఇప్పుడు ఉన్న నాయకులు ఎందుకు నోరు మెదపడం లేదని ప్రశ్నించారు అప్పట్లో జగిత్యాల జిల్లాకు మెడికల్ కాలేజీ వస్తదా అని అన్న నాయకులు కేసీఆర్ సారధ్యంలో కల్వకుంట్ల కవిత కృషి తో జగిత్యాల జిల్లాకు మెడికల్ కాలేజీనీ సాధించుకున్నామని ఈ సందర్భంగా గుర్తు చేశారు అప్పటి వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు హయాంలో మెడికల్ కాలేజీకు అన్ని అనుమతులు సాధించుకున్నామన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 18 నెలలైనా కూడా కేసీఆర్ ని విమర్శిస్తూనే ఉన్నారు కానీ పాలన మీద దృష్టి సాదించడం లేదన్నారు రేవంత్ రెడ్డి పాలనను గాలికి వది.లేసి ప్రతికార రాజకీయాలు చేస్తున్నారని ఇప్పటికైనా కళ్ళు తెరిచి జగిత్యాల జిల్లా మెడికల్ కాలేజీకి కావలసిన నిధులు విడుదల చేసి.మౌలిక సదుపాయాలు కల్పించి ఎన్ ఎమ్ సి నిబంధనలకు అనుగుణంగా అన్ని సౌకర్యాలు కల్పించి విద్యార్థి జీవితాలను నిలబెట్టాలని కోరారు ఈ కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ మహిపాల్ రెడ్డి మాజీ జడ్పీటీసీ మహేష్ మాజీ కౌన్సిలర్ దేవేందర్ నాయక్ సీనియర్ నాయకులు వెంకటేశ్వర్ రావు రిజ్వాన్ అనురాధ బాలే చందు తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ మహాసభ

**ముఖ్యఅతిథిగా జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్**



జగిత్యాల జూన్ 18 (వుదయం ప్రతినిధి) జగిత్యాల జిల్లా కేంద్రంలో దేవిశ్రీ గార్డెన్ లో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆద్వర్యంలో బుధవారం నిర్వహించిన జగిత్యాల జిల్లా మహాసభ కు హాజరైన జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ అనంతరం టీడబ్ల్యూజేఎఫ్ ఐడీ కార్డులను సభ్యులకు అందజేశారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా మీడియా పని చేస్తుందని సమాజంలో ప్రజల చైతన్యానికి జర్నలిస్ట్ లు ప్రధాన పాత్ర పోషిస్తున్నారన్నారు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో దేశ స్వాతంత్ర్యంలో మీడియా పాత్ర అందరికీ తెలిసిందేనని మీడియా మిత్రులకు ఇండ్ల స్థలాలు అక్రిడేషన్ విద్య హెల్త్ కార్డ్ లు తదితర అంశాలపై నాకు పూర్తి అవగాహన ఉందని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి తన వంతుగా కృషి చేస్తానన్నారు జగిత్యాల జిల్లా కేంద్రంలో ప్రెస్ క్లబ్ కు స్థలం కేటాయించి నిధులు మంజూరు చేసి భవనం నిర్మాణం చేయటం చాలా సంతృప్తి కలిగిందని అర్హులైన జర్నలిస్ట్ లకు డబల్ బెడ్ రూం ఇండ్ల ను మంజూరు చేస్తానన్నారు తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని తప్పుడు వార్తలను ఖండించాలన్నారు ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య సంజీవ రాజుఎన్నం కిషన్ టివి సూర్యం క్యాదసు నాగయ్య జుంబర్తి శంకర్ చెట్పల్లి సుధాకర్ ప్రభాత్ రంగు మహేష్ నాగరాజు గట్టు రాజు క్రాంతి తదితరులు పాల్గొన్నారు

# అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి...

**నాణ్యతలేకుండా పనులు చేస్తే సహించేదిలేదు... అట్టి వారిపై చర్యలు తప్పవు...**
**ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్**



జగిత్యాల జూన్ 18 (వుదయం ప్రతినిధి) జగిత్యాల పట్టణ 31వ వార్డులో టుఫైడ్ నిధులు 20 లక్షలతో నూతనంగా వేసిన 280 మీటర్ల సీసీ రోడ్డు పనులను స్థానిక నాయకులతో కలిసి పరిశీలించిన జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రోడ్ల నిర్మాణంలో నాణ్యత పాటించాల్సిన అవసరం ఉందని 31వ వార్డులో స్థానిక ప్రజలు కొద్ది రోజుల క్రితం వేసిన రోడ్డు పాడవడం దృష్టికి తీసుకువచ్చారన్నారు 6 నెలలకే సీసీ రోడ్డు పాడవడం కాంట్రాక్టర్ అధికారులు నిర్లక్ష్యం ఇందుకు కారణమని ఇంజనీరింగ్ అధికారులు పై ఆగ్రహం వ్యక్తం చేశారు పనుల్లో నాణ్యత లేకుంటే చర్యలు తీసుకోవాలని అధికారులను కోరుతున్నానన్నారు సీసీ పనులు పూర్తయిన తర్వాత క్యూరింగ్ సరిగా చేయాలని పట్టణంలో సీసీ డ్రైనేజ్ లపై రోడ్డు వెడల్పు గా చేయటానికి స్లాబ్ లకు ఎస్టిమేట్ రూపొందించాలని జగిత్యాల పట్టణానికి 70 కోట్ల నిధులు మంజూరు అయ్యాయని పట్టణ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు గోలి శ్రీనివాస్ అడువాల లక్ష్మణ్ అబ్దుల్ ఖాదర్ ముజాహిద్ మీర్ ఖాజిం అలీ సుల్తాన్ ఉద్దీన్ అహమ్మద్ చెట్పల్లి సుధాకర్ దుమాల రాజ్ కుమార్ ఫిరోజ్ జావేద్ నుమాన్ సల్మాన్ జుబేర్ గిరి ప్రభాత్ సింగ్ ఠాగూర్ శరత్ రావు రంగు మహేష్ ములసపు మహేష్ బిక్షపతి ఏఈ శరన్ రవి శంకర్ క్రాంతి మున్సిపల్ సిబ్బంది మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# మున్సిపల్ అధికారులతో సమీక్ష సమావేశం...

**ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్**



మెట్ పల్లి జూన్ 18 (వుదయం విలేఖరి) మెట్పల్లి పట్టణ మున్సిపల్ కార్యాలయంలో బుధవారం మున్సిపల్ అధికారులతో కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ సమీక్ష సమావేశం నిర్వహించారు వర్షాకాలం ప్రారంభమవుతున్న దృశ్య పలు సమస్యలను ఎమ్మెల్యే మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకురావడం జరిగింది వాటిని వెంటనే పూర్తి చేయాలని అధికారులను కోరారు వేంపేట రోడ్డు బ్రిడ్జి కింద వర్షం కురిస్తే నీళ్లు ఆగడం వలన రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు అవుతున్నాయని దానికి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు కొన్ని వార్డులలో డ్రైనేజీ సమస్య ఉండటం వల్ల నీరు నిలువ ఉంటుందని వెంటనే నీటి నిర్వహణ తొలగించాలని కోరారు ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ మోహన్ డిఈ నాగేశ్వరరావు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల సందర్శన...

## జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్





కోరుట్ల జూన్ 18 (వుదయం ప్రతినిధి) మేడిపల్లి మండలం కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను బుధవారం జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ పరిశీలించారు మేడిపల్లి మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను జిల్లా కలెక్టర్ పరిశీలించి 10వ తరగతి విద్యార్థులతో ఉపాధ్యాయులతో మాట్లాడారు పాఠ్యాంశం బోధన (ఐ ఎఫ్ టి) ఇంటర్ యాక్ట్ ప్లాంట్ ప్యానల్ ద్వారా విద్యార్థులకు బోధించేటప్పుడు తరగతి గదిలో విద్యార్థులతో కూర్చొని జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ విద్యా బోధన ను గమనించారు పాఠశాల విషయాల గురించి విద్యార్థులను ఉపాధ్యాయులకు అడిగి తెలుసుకున్నారు వంటగది సామాగ్రి పప్పు దినుసులు వంట నూనె సంబంధించినవి నాణ్యత పరిమాణాలతో ఉండాలి పిల్లలకు మంచి భోజనం అందించాలి పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని నీరు నిలువ ఉండకుండా చూడాలి ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉండేలా చూడాలని పాఠశాల ఉపాధ్యాయులకు జిల్లా కలెక్టర్ ఆదేశించారు ఈ కార్యక్రమంలో కోరుట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి జివాకర్ రెడ్డి డిఇఓ రామ్ ఎమ్మార్వో సంబంధిత అధికారులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ చేసిన ఏలే మల్లికార్జున్

నిజాంసాగర్, జూన్ 18 (వుదయం ప్రతినిధి): ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పథకంలో భాగంగా పైలట్ ప్రాజెక్టుగా ఎంపికైన నిజాంసాగర్ మండలం సుల్తాన్ నగర్ గ్రామంలో బుధవారం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఏలే మల్లికార్జున్ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూఇది గ్రామ అభివృద్ధికి, నిరుపేద కుటుంబాలకు నివాసం కల్పించే దిశగా ఒక కీలకమైన అడుగుగా నిలిచిందని స్థానికులు అభిప్రాయపడ్డారు. ఈ పథకం ద్వారా అర్హులైన పేద ప్రజలకు స్వంత ఇంటి కల నెరవేరుతుందని ఆశాభావం వ్యక్తమవుతోందని తెలిపారు.



భూమి పూజ చేస్తున్న దృశ్యం
భూమి పూజ చేస్తున్న దృశ్యం

ఈ కార్యక్రమంలో సుల్తాన్ నగర్ గ్రామ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# భూ సమస్యల పై వచ్చిన ప్రతి దరఖాస్తు పరిష్కారానికి కృషి...

**జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్**




**మేడిపల్లి మండలం కట్ల కుంట గ్రామాలలో జరుగుతున్న రెవెన్యూ సదస్సులను సందర్శించిన జిల్లా కలెక్టర్**

కోరుట్ల జూన్ 18 (వుదయం ప్రతినిధి) రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యల పై వచ్చిన ప్రతి దరఖాస్తు పరిష్కారానికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ అన్నారు బుధవారం జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ జగిత్యాల మండలంలో కట్లకుంట గ్రామంలో నిర్వహిస్తున్న తెలంగాణ భూభారతి రెవెన్యూ సదస్సు జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలం కట్లకుంట గ్రామంలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను పరిశీలించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ మాట్లాడుతూ రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను త్వరగా ఫీల్డ్ విచారణ పూర్తి చేసే పరిష్కరించాలన్నారు వచ్చిన దరఖాస్తులలో విచారణ పూర్తయిన వాటిని వెంటనే ఆన్ లైన్ లో నమోదు చేయాలన్నారు రెవెన్యూ సదస్సులలో వచ్చిన ప్రతి దరఖాస్తుకు వాటి పూర్తి వివరాలు తీసుకోవాలని భూ భారతి చట్ట ప్రకారం వాటి పరిష్కారానికి పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు ఈ కార్యక్రమంలో కోరుట్ల రెవెన్యూ డివిజనల్ కోరుట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి జివాకర్ రెడ్డి తహసిల్దార్ మునీందర్ ఎంపీడీవో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# ఊరికో బస్సు ఇంటికో దీపం నినాదంతో కాంగ్రెస్ ప్రభుత్వాలు అభివృద్ధికి బాటలు వేశాయి

**మహిళల 186 కోట్ల ఉచిత బస్సు ప్రయాణాలకు ఆర్థిక శాఖ 6,210 కోట్లు చెల్లించింది**

**ఏమైపోతుందో అనుకున్న ఆర్టీసీని లాభాల బాట పట్టించాం**

**మహిళలతో బ్యాటరీ బస్సులు కొనుగోలు చేయించి పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దుతున్నాం**

**ఆర్టీసీ స్థలాలపై సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటు చేయండి**

**మధిర బస్ స్టాండ్ శంకుస్థాపన సభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు**

మధిర జూన్ 18 (వుదయం ప్రతినిధి)ఊరికో బస్సు, ఇంటికో దీపం పేరిట నాటి కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి మర్రి చెన్నారెడ్డి కాలం నుంచి రాష్ట్రంలో అభివృద్ధికి బాటలు వేసామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. బుధవారం నియోజకవర్గ కేంద్రంలో 10 కోట్లతో నిర్మించనున్న బస్టాండ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన, 10 కొత్త బస్సుల ప్రారంభం అనంతరం ఏర్పాటుచేసిన సభలో ప్రసంగించారు. ఊరికో బస్సు నినాదంతో రాష్ట్రంలోని ప్రతి గ్రామానికి బస్సు సౌకర్యాన్ని కల్పించాలని, కరెంటు లేని ఇల్లు ఉండదని ఇంటికో దీపం పేరుతో ప్రతి ఇంట్లో విద్యుత్ వెలుగులు విరజిమ్మలనేది కాంగ్రెస్ ప్రభుత్వాల సిద్ధాంతం అన్నారు. నేటి వరకు ఈ విధానాన్ని ముందుకు తీసుకు వెళ్తున్నాం అన్నారు. గత పది సంవత్సరాలపాటు అధికారంలో ఉన్నవారు ఆర్టీసీని నిర్లక్ష్యం చేశారని అన్నారు. రాష్ట్రంలో అతిపెద్ద ప్రభుత్వ రంగ సంస్థ తక్కువ ధరతో సామాన్యునికి రవాణా సౌకర్యం కల్పించే ఎర్ర బస్సును, ఆర్టీసీనినిలదొక్కుకునేలా ప్రజా ప్రభుత్వం చర్యలు చేపట్టింది అన్నారు. నిజంగా ప్రజల పట్ల నిబద్ధత, ఆలోచన ఉన్నవారే ఈ



తరహా ఆలోచన చేస్తారు అన్నారు. ఆర్టీసీని లాభాల బాట పట్టించేందుకు రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్ నిత్యం కృషి చేస్తున్నారని డిప్యూటీ సీఎం అభినందించారు. ఏమైపోతుందో అనుకున్న ఆర్టీసీని ప్రజా ప్రభుత్వం లాభాల బాట పట్టించిందని, జనాభాలో నగభాగమైన మహిళలను గౌరవించుకునేందుకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం సౌకర్యం కల్పించామన్నారు. రాష్ట్రంలోని మహిళలు. ఒక మూల నుంచి మరో మూలకు బడి, గుడి, ఆసుపత్రి, మహిళా కూలీలు పొలాలకు వెళ్లాలన్న ఉచితంగా ప్రయాణించే సౌకర్యాన్ని ప్రభుత్వం కల్పించింది అన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అరగంటలోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించాం అన్నారు. ఇప్పటివరకు రాష్ట్రంలో మహిళలకు 186 కోట్ల జీరో టికెట్లు జారీ చేయగా 6,250 కోట్లు ఆర్థిక శాఖ ఆర్టీసీకి చెల్లించాల్సి ఉండగా ఇందులో ఇప్పటికే 6,210 కోట్ల రూపాయలు ఆర్టీసీకి చెల్లించాం అన్నారు.

మహిళల ఉచిత ప్రయాణాలతో ఆర్టీసీ బస్సులు నిండుగా పూర్తి సామర్థ్యంతో రాష్ట్రంలో తిరుగుతున్నాయి అన్నారు.

ఆర్టీసీకి ఆదాయం కల్పించడంతోపాటు మహిళలను మహాలక్ష్మి లుగా గౌరవించుకుంటున్నామని డిప్యూటీ సీఎం తెలిపారు.

మారుతున్న కాలానికి అనుగుణంగా బస్సులు, బస్టాండ్లు ఆధునికీకరణ జరుగుతున్నాయని తెలిపారు. మధిర బస్టాండ్ పరిసరాల్లో నీళ్లు నిలబడుతున్నాయని చెప్పగానే రవాణా శాఖ మంత్రి నివేదిక తెప్పించుకొని ఆర్టీసీ బోర్డులో ప్రవేశపెట్టి పది కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసినందుకు రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్ కు మధిర నియోజకవర్గ ప్రజల తరపున ధన్యవాదాలు తెలిపారు. అత్యాధునిక వసతుల తో, నాణ్యతతో మధిర బస్టాండ్ పనులు త్వరితగతిన పూర్తి కావాలని డిప్యూటీ సీఎం అన్నారు. మధిర లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు జరుగుతున్నాయి, ఆర్టీసీ డిపో డ్రైనేజీని అనుసంధానం చేయాలని అధికారులను ఆదేశించారు. మధిర నియోజకవర్గ అభివృద్ధికి బస్టాండ్ ఆయూ పట్టు అన్నారు. బ్యాటరీతో నడిచే 600 బస్సులను మహిళా సంఘాలకు ఇచ్చాం, రాబోయే రోజుల్లో స్వయం సహాయక సంఘాల సభ్యులకు బ్యాంకుల నుంచి లింకేజీ ఇప్పించి, బస్సులు కొనుగోలు చేయించి, ఆ బస్సులను ఆర్టీసీకి లీజుకు ఇప్పించి మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దుతాం అని డిప్యూటీ సీఎం తెలిపారు. ఆర్టీసీ సంస్థ భవనాలపై సోలార్ ఉత్పత్తికి రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేసుకొని సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేయాలని డిప్యూటీ సీఎం సూచించారు.

# లబ్దిదారుల ఇంటి వద్దనే చెక్కుల పంపిణీ



జయశంకర్ భూపాలపల్లి జూన్ 18(వుదయం ప్రతినిధి) మంథని నియోజకవర్గంలోని లబ్ధిదారుల ఇంటి వద్దకు చేరుకొని సీఎంఆర్ఎఫ్ కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసినట్లు ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు వ్యక్తిగత ప్రభుత్వ సహాయకులు ఆకుల చంద్ర శేఖర్ బుధవారం ఒక ప్రకటలో పేర్కొన్నారు మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు మహాముత్తారం, పలిమెల, మహదేవపూర్ మండలాలకు సంబంధించిన కళ్యాణ లక్ష్మి, సీఎంఆర్ చెక్కులను లబ్ధిదారులకు అందజేసినట్టు తెలిపారు మహాముత్తారం మండలం - 21 కళ్యాణ లక్ష్మి చెక్కులు 19 సీఎంఆర్ఎఫ్ చెక్కులు, మహదేవపూర్ మండలం 23 ఏంఆర్ఎఫ్ చేక్కులు, పలిమెల మండలం 15 కళ్యాణ లక్ష్మి చెక్కులు మరియు 1 సీఎంఆర్ఎఫ్ చెక్కు మరియు భూపాలపల్లి మండలానికి - 1 సీఎంఆర్ఎఫ్ చెక్కు, మొత్తం 80 చెక్కులు - 47 లక్షల 66 వేల రూపాయల విలువచేసే చెక్కులను మంత్రి శ్రీధర్ బాబు మంజూరు చేయించగా మహాముత్తారం మండలంలోని పెగడపల్లి,పోలారం, నిమ్మగూడెం, స్తంభంపల్లి (పిపి), యామన్ పల్లి, సింగంపల్లి, బోర్లగూడెం, కొర్లకుంట, కనుకునూర్, మరియు రేగులగూడెం, పలిమెల మండలంలోని దమ్మూర్, పలిమెల, పంకెన, నీలంపల్లి, లెంకలగడ్డ, పలిమెల, సర్వాయిపేట, ముకునూర్ మరియు మోదేడు, మహదేవపూర్ మండలంలోని ఎడపల్లి, బొమ్మాపూర్, రాపల్లికోట, మహదేవపూర్, బ్రాహ్మణపల్లి, సూరారం, అంబట్ పల్లి,

గ్రామాలలో పర్యటించి చెక్కులను లబ్ధిదారుల ఇంటి వద్దకే చేరుకొని చెక్కులు పంపిణీ చేసినట్లు వెల్లడించారు మరోవైపు కళ్యాణ్ లక్ష్మి సీఎంఆర్ఎఫ్ ద్వారా నిధులు మంజూరు చేయించిన మంత్రి శ్రీధర్ బాబుకు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు.

# వ్యాక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బిజెపి బూత్ అధ్యక్షునికి ఆర్థిక సహాయం

**- సహాయం అందించిన డాక్టర్ వాన్నల వెంకటరమణ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు**

వరంగల్, జూన్ 18(వుదయం జిల్లా ప్రతినిధి) : వరంగల్ జిల్లా కాశిబుగ్గ మండలం 21 వ డివిజన్ బిజెపి 71 వ బూత్ అధ్యక్షులు దేవులపల్లి రాకేష్ గారికి ఇటీవల వారి భార్య సీకేఎం హాస్పిటల్ లో డెలివరీ అయినందున ఆరోగ్య ఖర్చుల కోసం 5000 ఆర్థిక సహాయం చేసిన డాక్టర్ వన్నాల వెంకటరమణ గారు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు. . డాక్టర్: వన్నాల వెంకటరమణ గారి సోదరుడు డాక్టర్: “వన్నాల అరవింద్ కుమార్” స్థాపించిన సమైక్య వ్యాక్ ఫౌండేషన్ ద్వారా సుమారు 600 పైచిలుక కుటుంబాలకు నెలకు 10 కిలోల బియ్యం, పలు ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించి, వారి కంటి చూపు కొరకు ఆపరేషన్లు చేయించడం జరుగుతుంది. అంతేకాకుండా తల్లిదండ్రులు కోల్పోయిన అనాధ పిల్లల చదువుల కొరకు ఆర్థిక



సాయం, ప్రభుత్వ పాఠశాలలో ఉచిత నోట్ బుక్స్ పంపిణీ వంటి ఎన్నో కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో భాగంగా కాశిబుగ్గ మండల అధ్యక్షులు అపురూప రజనీష్ నేత,వరంగల్ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ నోముల రతన్,మండల కార్యదర్శి గాదె భిక్షపతి,సురేందర్ పాల్గొన్నారు

# తెలంగాణ రైతు కమిషన్ బృందం హై పవర్ కమిటీతో సమావేశం

కార్వాన్,జూన్ 18(వుదయం జిల్లా ప్రతినిధి) : పంచుకుల నగరంలోని పబ్లిక్ వర్క్స్ డిపార్ట్‌మెంట్ రెస్ట్ హౌస్‌కి చేరుకున్న తెలంగాణ రైతు కమిషన్ బృందం, విత్తన చట్టం కమిటీ సభ్యులు హై పవర్ కమిటీతో బుధవారం సమావేశమయ్యారు. ఈ సమావేశంలో రాష్ట్రంలోని ప్రధాన పంటల పరిస్థితి, రైతుల సమస్యలు, మార్కెటింగ్ విధానం, ప్రభుత్వ పథకాలు, నకిలీ విత్తనాల నియంత్రణపై కమిటీకి వివరాలు అందజేశారు.

# అందరం కలిసి కట్టుగా పని చేద్దాం

మహబూబాబాద్, జూన్ 18(ఎ.ఎం.ఎస్): మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో కళ్యాణలక్ష్మి - షాదీ ముబారక్ పథకం కింద మొత్తం 107మంది లబ్దిదారులకు రూ. 1, 082, 412రూ, విలువైన చెక్కులను బుధవారం పంపిణీ చేశారు. అనంతరం మరో 69 మంది లబ్ధిదారులకు రూ. 21, 17, 00 రూ, విలువైన సీఎం సహాయనిది చెక్కులను ఎమ్మెల్యే డా భూక్యా మురళీ నాయక్ స్వయంగా అందజేశారు.

# అక్రమ సంబంధంపై దాడి ఇద్దరిని బంధించి గుడిలో కొట్టిన ఘటన





సంగారెడ్డి జిల్లా, బీడీఎల్, రుద్రారం జూన్ 18(వుదయం ప్రతినిధి): బీడీఎల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వెలమల గ్రామంలో అక్రమ సంబంధం పెట్టుకున్నారని ఇద్దరిపై దాడి చేసిన ఘటన కలకలం రేపింది. బీడీఎల్ సీఐ స్వామి గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం రుద్రారం గ్రామానికి చెందిన అరుణ అనే మహిళ వివాహం వెలమల గ్రామానికి చెందిన యాదయ్యతో కొన్ని కాలం క్రితం జరిగింది. అయితే భార్యా భర్తల మధ్య వచ్చిన విభేదాల కారణంగా అరుణ తన తల్లి దండ్రుల ఇంటి వద్ద, రుద్రారం గ్రామంలో నివసిస్తోంది. ఈ సమయంలో అరుణకు అదే గ్రామానికి చెందిన శ్రీనివాస్ తో అక్రమ సంబంధం ఉన్నట్టు ఆరోపణలు వచ్చాయి. ఈ విషయం తెలుసుకున్న శ్రీనివాస్ భార్య, అతని పిల్లలను ఇబ్బంది పెట్టడంతో పటాన్చెరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కౌన్సిలింగ్ ఇచ్చి ఇరువురిని వదిలేశారు. అయితే అనంతరం వెలమల గ్రామానికి చెందిన అశోక్, వినయ్, రజిని తదితరులు శ్రీనివాస్, అరుణను తమ గ్రామానికి తీసుకెళ్లి ఒక గుడిలో బంధించి తీవ్రంగా దాడి చేశారు. సమాచారం అందుకున్న బీడీఎల్ పోలీసులు వెంటనే ఘటన స్థలానికి చేరుకొని బాధితులను రక్షించి, పటాన్చెరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం వారి ఆరోగ్యం నిలకడగా ఉందని సమాచారం.

ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

# ప్రైవేటు పాఠశాలలలో విద్యా హక్కు చట్టాన్నీ అమలు చేయాలని ఆర్డిఓ కి వినతి పత్రం.

**ఏఐఎఫ్డిఎస్ వరంగల్ జిల్లా సహాయ కార్యదర్శి మార్త నాగరాజు.**

నర్సంపేట జూన్ 18(వుదయం ప్రతినిధి): నర్సంపేట డివిజన్ కేంద్రంలో ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాలలో ఉన్నటువంటి సమస్యలు పరిష్కరించాలని నర్సంపేట ఆర్డీవో ఉమారాణి కి వినతి పత్రం ను అఖిలభారత ప్రజాతంత్ర విద్యార్థి సమైక్య వరంగల్ జిల్లా సహాయ కార్యదర్శి మార్త నాగరాజు ఆధ్వర్యంలో అందజేశారు. వారు మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలల్లో కార్పొరేట్ విద్య పేరుతో అధిక ఫీజులు వసూలు చేస్తూ సామాన్య ప్రజల నడ్డి విరుస్తున్నారని ప్రైవేట్ పాఠశాలల్లో అధిక ఫీజులు నియంత్రించడంతో పాటు ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించి, పాఠశాలలను బలోపేతం చేయాలని



ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 2009విద్యా హక్కు చట్టంలో భాగంగా ప్రైవేటు పాఠశాలల్లో 25% నిరుపేద విద్యార్థులకు ఉచిత విద్యను అమలు చేయాలని అధికారులను కోరారు. జర్నలిస్టు పిల్లలకు ప్రభుత్వ పాఠశాలలో మాదిరిగానే ప్రైవేటు పాఠశాలలో ఉచిత విద్యను అందించాలని, ప్రైవేట్ పాఠశాలల్లో అధిక ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలల యజమాన్యాలపై చట్టారీత్యా చర్యలు తీసుకోవాలని అదేవిధంగా డివిజన్ పరిధిలో ఉన్నటువంటి హాస్టలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని అన్నారు. లేనిపక్షంలో విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏ ఐ ఫ్ డి స్ జిల్లా కమిటీ సభ్యులు కళ్ళేపెల్లి రాకేష్, వరంగల్ జిల్లా కమిటీ సభ్యులు మార్త సుధ తదితరులు పాల్గొన్నారు.

# బోగస్ ధృవపత్రాలతో ఆసుపత్రులు నడిపితే క్రిమినల్ కేసులు నమోదు,

**ప్రైవేట్ ఆసుపత్రులపై కట్టుదిట్టమైన తనిఖీలు,**
**అనుమతుల్లేని స్కానింగ్ కేంద్రాలపై చర్యలు చేపట్టాలి,**
**ఆసుపత్రుల నిర్వహణపై సమగ్ర తనిఖీలు చేస్తాం,**
**వైద్య సేవల్లో పారదర్శకత, నిబంధనలు తప్పనిసరి,**
**జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**




నాగర్ కర్నూల్ జూన్ 18(వుదయం ప్రతినిధి) ప్రభుత్వ నిబంధనల మేరకు ప్రైవేట్ ఆసుపత్రులు అనుమతులు కలిగి ఉండటంతో పాటు ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధ్యక్షతన ,వైద్యాధికారులు, ఆసుపత్రి పర్యవేక్షకులు, ప్రోగ్రామ్ అధికారులు నూతన ప్రైవేట్ ఆసుపత్రుల అనుమతుల నిర్వహణపై జిల్లాస్థాయి కమిటీ సమావేశం నిర్వహించారు.నూతన అనుమతుల కోసం వచ్చిన ప్రతిపాదనలో ప్రైవేట్ ఆసుపత్రులు సరైన అనుమతులు, ధృవపత్రాలు కలిగి ఉన్నాయని అని కలెక్టర్ డిఎం హెచ్ఓను అడిగి తెలుసుకున్నారు.

నూతనంగా ప్రైవేట్ ఆసుపత్రుల అనుమతులకై వచ్చిన ప్రతిపాదనల వారీగా క్షేత్రస్థాయిలో పరిశీలన వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. కొత్తగా మంజూరుపై వచ్చిన 21 ఆసుపత్రిల వారి ధృవపత్రాల పరిశీలించడం జరిగిందా అని జిల్లా కలెక్టర్ ప్రశ్నించారు. నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పరంగా 72 ప్రైవేట్ ఆసుపత్రులకు ప్రభుత్వ అనుమతి కలిగి ఉన్నాయని, తెలిపారు. కొత్తగా నూతన ఆసుపత్రుల అనుమతుల కోసం 21 ప్రతిపాదనలు వచ్చాయని, డి ఎం హెచ్ ఓ జిల్లా కలెక్టర్ కు వివరించారు.జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ , మాట్లాడుతూ....... 1994 చట్టం ప్రకారం ప్రైవేట్ ఆసుపత్రుల నిర్వహణలో ప్రభుత్వ నియమ, నిబంధనలు అనుసరించాలని తెలిపారు. ప్రైవేట్ ఆసుపత్రులు, డయాగ్నొస్టిక్స్ సెంటర్లు, స్కానింగ్ కేంద్రాల నిర్వహణలో పారదర్శకత ఉండాలని, అన్ని నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు. నూతనంగా అనుమతుల కోసం వచ్చిన ప్రతిపాదనల ఆధారంగా ప్రతి ఆసుపత్రి సరైన అనుమతులు, ధృవీకరణ పత్రాలతో కూడి ఉందో లేదో పరిశీలించాలని ఆయన సూచించారు. ఆసుపత్రులలో బయో మెడికల్ వేస్టేజ్ పద్ధతులు పాటించడం, ఆసుపత్రి నిర్వహణ సక్రమంగా ఉండేలా నిబంధనలను అనుసరించి ఉన్నాయా లేదా అనే విషయాన్ని కూడా పరిగణంలోకి తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. తనిఖీలలో అనుమతి కాలపరిమితిని తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రతి ఆసుపత్రి, డయాగ్నొస్టిక్స్, స్కానింగ్ కేంద్రాల్లో చికిత్సకు, వైద్య పరీక్షలకు విధించే రుసుమును ప్రదర్శించాలన్నారు.లింగనిర్ధారణ చేయబోమని బోర్డులు ఏర్పాటు చేయాలని,అర్హత కలిగిన వైద్యులు, సాంకేతిక నిపుణులను మాత్రమే నియమించుకోవాలని,కన్సల్టేషన్ వైద్యుడిని రప్పించి వైద్యం అందిస్తే అఫిడవిట్ దాఖలు చేయాలని,స్కానింగ్ కేంద్రాల్లో పనిచేయని యంత్రాలు ఉంటే నివేదిక ఇవ్వాలని, రోగికి సంబంధించి శస్త్రచికిత్స వివరాలు, కేస్ షీట్లు, నివేదికలను మూడు సంవత్సరాల వరకు భద్రపర్చాలని, కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాల నియమం నిబంధనల ప్రకారం విధిగా అమలు జరిగేలా అందుకు అనుగుణంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. వైద్యం అందించే వారికి తగిన విద్యార్హత ఉండాలని, బోగస్ ధ్రువపత్రాలతో కొనసాగితే క్రిమినల్ కేసులు తప్పవని కలెక్టర్ బాదావత్ సంతోష్ హెచ్చరించారు.శస్త్రచికిత్సలకు, క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టం-1994, నిబంధనలు 1996'ను పకడ్బందీగా అమలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో కొనసాగుతున్న ప్రైవేటు ఆసుపత్రులను తనే స్వయంగా ఆకస్మిక తనిఖీలు చేపడతానని, ప్రభుత్వ నిబంధనలు పాటించని ప్రైవేట్ పాఠశాలలపై కఠిన చర్యలు చేపట్టనున్నట్లు కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు. జిల్లాలో 39 ఉన్న స్కానింగ్ కేంద్రాలు రిజిస్ట్రేషన్ అయ్యాయా లేదా అని, వీటిలో ప్రతీ నెల అన్ని కేంద్రాలు తనిఖీలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. రిజిస్ట్రేషన్ లేకుండా స్కానింగ్ మిషన్ కలిగి ఉండడం నేర మని, రిజిస్ట్రేషన్ లేని స్కానింగ్ మిషన్ ఉన్న ఆసుపత్రులు ఏమైనా ఉంటే ఇలాంటి వాటిపై కేసులు నమోదు చేయమని కలెక్టర్ ఆదేశించారు. నిబంధనలు పాటించకుండా లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో ప్రైవేటు ఆసుపత్రుల అనుమతుల జిల్లా కమిటీ సభ్యులు అదనపు కలెక్టర్ దేవ సహాయం, అదనపు ఎస్పి రామేశ్వర్, డిఎంహెచ్ఓ స్వరాజ్యలక్ష్మి, ప్రైవేట్ ఆసుపత్రుల జిల్లా అధ్యక్షులు డాక్టర్ చెన్నయ్య, జిల్లా ఇమినైజేషన్ అధికారి డాక్టర్ రవికుమార్, జిల్లా శ్రీ శిశు సంక్షేమ శాఖ అధికారిని రాజేశ్వరి, బాలిక విద్యాభివృద్ధి అధికారిని శోభారాణి, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ వెంకట దాస్, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణకార సంఘం నూతన అధ్యక్షులుగా మహేష్



మెట్ పల్లి జూన్ 18 (వుదయం విలేఖరి) మెట్ పల్లి పట్టణ స్వర్ణకార సంఘం నూతన అధ్యక్షులుగా వంగల మహేష్ ఎన్నికయ్యారు పట్టణ స్వర్ణకార సంఘం అధ్యక్ష కార్యవర్గ రెండు సంవత్సరాల కాలపరిమితికి పట్టణంలోని వీర బ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో ఎన్నికలు నిర్వహించి కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారులు తెలిపారు అనంతరం అధ్యక్షులు వంగల మహేష్ తో పాటు ఉపాధ్యక్షులుగా శ్రీపాద సతీష్ ప్రధాన కార్యదర్శి తోగిటి విద్యాసాగర్ సహాయ కార్యదర్శి కలికోట లక్ష్మణ్ కోశాధికారిగా మాల్యాల శేఖర్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు పేర్కొన్నారు ఈ సందర్భంగా నూతన స్వర్ణకార సంఘం అధ్యక్షులు మహేష్ మాట్లాడుతూ స్వర్ణకార సంఘం అభివృద్ధికి అందరి సహకారంతో ముందుకెళ్తానని తన ఎన్నికకు సహకరించిన స్వర్ణకార సంఘం సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేసారు శుక్రవారం రోజున ప్రమాణ స్వీకార కార్యక్రమం ఉంటుందని దీనికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే నియోజకవర్గ ముఖ్య నాయకులు పాల్గొంటారన్నారు నూతనంగా ఎన్నికైన కార్యవర్గాన్ని సంఘ కుల బంధువులు అభినందించారు

# నూతన విద్యుత్ స్తంభాల ఏర్పాటు



ధర్మపురి జూన్ 18(వుదయం విలేకరి): తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సహకారంతో పట్టణంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా నూతన విద్యుత్ స్తంభాల కొరకు 26 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగింది. 3వ వార్డ్ లో నూతన విద్యుత్ స్తంభాల ఏర్పాటు ప్రక్రియ ప్రారంభ మైనది. పట్టణంలోని 15 వార్డుల్లో విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుముల. లావణ్య లక్ష్మణ్, ఆలయ చైర్మన్ జక్కు రవీందర్. విద్యుత్ శాఖ అధికారులు, మున్సిపల్ కమిషనర్ రాజశేఖ ర్,మున్సిపల్ సిబ్బంది,మాజీ కౌన్సిలర్లు వేముల నాగలక్ష్మి, సంగనబట్ల సంతోషి,జక్కు పద్మ. గరిగె అరుణ,నాయకులు వేముల .రాజేష్, చీపిరిశెట్టి రాజేష్, వొజ్జల నరేందర్, చిట్టనోజు రమేశ్,గరిగె రమేష్, ప్రశాంత్,నరేష్, బొల్లారపు పోశన్న తదితరులు పాల్గొన్నారు.

## నారాయణకు ఆర్థిక సహాయాన్ని అందజేసిన సూర్య దినపత్రిక కరీంనగర్ కుటుంబ సభ్యులు



కోరుట్ల జూన్ 18 (వుదయం ప్రతినిధి) ఇటీవల అనారోగ్య కారణాలవల్ల కాలు కోల్పోయిన కోరుట్ల సూర్య ఆర్సి నారాయణకు సూర్య దినపత్రిక కరీంనగర్ యూనిట్ కుటుంబ సభ్యుల తరఫున బుధవారం ఆర్థిక సహాయాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో సూర్య దినపత్రిక కరీంనగర్ యూనిట్ కుటుంబ సభ్యులు నారాయణ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

## అక్కెనపెల్లి సునీల్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి కొప్పుల



ధర్మపురి జూన్18(వుదయం విలేకరి):ధర్మపురి పట్టణ వాస్తవ్యులు మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అక్కెనపెల్లి సునీల్ ఇటీవలే మృతి చెందగా బుధవారం మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ వారి కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపి, మనోధైర్యాన్ని ఇచ్చారు.అన్ని వేళలా సునీల్ కుటుంబానికీ అండగా ఉంటామని తెలిపారు.

# యాదవులకు మంత్రి పదవి ఇవ్వాలి.!

**అధిక సంఖ్య ఉన్న కులాలను విస్మరించడం దారుణం**
**సీఎం రేవంత్ రెడ్డి ఆలోచించి నిర్ణయం తీసుకోవాలి**
**నామినేటెడ్ పోస్టుల్లోనూ అవకాశం కల్పించాలి**
**ఈనెల 30న యాదవుల ఆత్మగౌరవ సభ..యాదవ బిడ్డలంతా భారీగా తరలిరావాలి**
**కుడా మాజీ చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్**



హనుమకొండ, జూన్ 18(వుదయం జిల్లా ప్రతినిధి) : దేశ రాజకీయాల్లో కీలక పాత్ర పోషించడమే కాకుండా, రాష్ట్రంలో అత్యధిక జనాభా ఉన్న యాదవ జాతికి కేబినెట్ లో చోటు లేకపోవడం సిగ్గుచేటని అఖిల భారత యాదవ సంఘం సభ్యుడు, కుడా మాజీ చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్ అన్నారు. బుధవారం హన్మకొండ రాంనగర్ లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి అఖిల భారత యాదవ సంఘం సభ్యులు రాజారాం యాదవ్, గోవర్ధన్ యాదవ్, సుందర్ రాజ్ పాల్గొన్నారు. ఈనెల 30న హైదరాబాదులో జరిగే యాదవుల ఆత్మగౌరవ సభకు భారీసంఖ్యలో రావాలని పిలుపునిచ్చారు. అనంతరం కుడా మాజీ చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్ మాట్లాడుతూ.. ఎమ్మెల్యేలు లేరు అనే సాకుతో యాదవ జాతిని వెనకబాటుకు గురిచేయవద్దని, వెంటనే మంత్రి పదవి కేటాయించాలని కోరారు. ప్రతీ జిల్లాలో, నియోజకవర్గంలో యాదవ కులస్తులు ఆవేదనతో ఉన్నారని చెప్పారు. నీతికి, నిజాయితీకి ప్రతీక యాదవ జాతి అని చెప్పే కాంగ్రెస్ పెద్దలు తక్షణమే మంత్రి పదవి ఇవ్వాలని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి మంచి మనసుస్తో అలోచించి కులానికి పదవి కల్పించాలని విన్నవించారు. ఈనెల 30వ తేదీన యాదవుల ఆత్మగౌరవ సభ ఇందిరా పార్క్ లో నిర్వహిస్తున్నామని, యాదవ బిడ్డలంతా తరలివచ్చి సభను విజయవంతం చేయాలని పిలుపునించారు.

ప్రభుత్వానికి కనువిప్పు కలిగేలా..

రాజారాం యాదవ్

యాదవ జేఏసీ ఆధ్వర్యంలో జూన్ 30న ఇందిరా పార్క్ లో యాదవ ఆత్మగౌరవ సభ నిర్వహిస్తున్నామని రాజారాం యాదవ్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి కనివిప్పు కలిగేలా ఈ సభ ఉండబోతోందని పేర్కొన్నారు. సభను విజవంతం చేయడానికి ఉమ్మడి వరంగల్ జిల్లా యాదవులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో యాదవులకు మంత్రి పదవి లేకపోవడం దుర్మార్గపు చర్య అని అభివర్ణించారు.


హిందూ జాతికి భగవద్గీతను అందించిన జాతి యాదవ జాతి అని, తెలంగాణలో గోల్కొండను నిర్మించిన చరిత్ర యాదవ జాతిదని గుర్తు చేశారు.

రేవంత్ రెడ్డి ప్రభుత్వం మళ్లీ నింపబోయే కేబినెట్ పదవుల్లో యాదవ జాతికి పెద్ద పీట వేయాలని కోరారు. అలాగే జనాభా ధమాషా పద్ధతిలో యాదవులకు రావాల్సిన నామినేటెడ్ పదవులు ఇవ్వాలన్నారు. గతంలో బీఆర్ఎస్ హయాంలో జరిపిన సమగ్ర కుటుంబ సర్వేలో ముస్లింలు లేకుండా బీసీలు 52% ఉన్నారని, కానీ ఇప్పుడు ముస్లింలను కలుపుకొని 56% బీసీలు ఉన్నారు అని చెప్పడం సిగ్గుచేటన్నారు. కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం 42% స్థానిక సంస్థల్లో బీసీలకు అవకాశం కల్పించాలని కోరారు. యాదవులు, మున్నూరుకాపులు లేని మంత్రి మండలి ఉండటం బాధాకరమని పేర్కొన్నారు. కాంగ్రెస్ కు మున్నూరుకాపులు కే కేశవరావు, డీఎస్ లాంటి వారు ఎన్నో సేవలు చేశారని చెప్పారు. బీసీలకు మంత్రి మండలిలో సముచిత స్థానం కల్పించాలని బీసీ కులాల లెక్కన 9 మందికి చోటు కల్పించాలని కోరారు. యాదవులు ఎన్నో రోజులుగా ఎదురు చూస్తున్న రెండో విడత గొర్రెల పంపిణీని వెంటనే చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం గోవర్ధన్ యాదవ్ మాట్లాడుతూ.. చరిత్రలో యాదవులు లేకుండా మంత్రి మండలి లేదని, యాదవ మంత్రి లేకుండా పాలన చేస్తున్న ఏకైక సీఎం రేవంత్ రెడ్డి అని ఎద్దేవా చేశారు. యాదవులను మరిచిపోతే కచ్చితంగా తగిన మూల్యం చెల్లిస్తారన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మా సత్తా చాటుతామని హెచ్చరించారు. మేకల కృష్ణ యాదవ్ మాట్లాడుతూ.. అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీలకు మొదటి అడుగు వేసి ఓట్లు వేసింది యాదవ జాతి బిడ్డలేనని గుర్తు చేశారు. యాదవులకు మంత్రి పదవి ఇవ్వకపోవడంలో కాంగ్రెస్ ఉద్దేశం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గోవర్ధన్ యాదవ్, గీరబోయిన రాజయ్య యాదవ్,మేకల కృష్ణ యాదవ్, మాదం రజనీ కుమార్, సిద్దిరాజు యాదవ్, గంద్రకోట రాకేష్ యాదవ్, పృధ్వి యాదవ్, ప్రమోద్ యాదవ్, సాయి యాదవ్, రాజు యాదవ్, బండి పర్వతాలు యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ విద్యుత కనెక్షన్ల మంజూరులో జాప్యం తగదు,

**దరఖాస్తు చేసుకున్న రైతులందరికీ కనెక్షన్లు ఇవ్వాలి,**
**విద్యుత్ అధికారుల సమీక్షలో మంత్రి జూపల్లి కృష్ణారావు ,**


నాగర్ కర్నూల్ జూన్ 18(వుదయం ప్రతినిధి) ఇది రైతు ప్రభుత్వం.. రైతును రాజును చేయాలనే ప్రభుత్వ ఆలోచనకు అనుగుణంగా విద్యుత్ శాఖ అధికారులు పని చేయాలని, దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికీ విద్యుత్ లైన్, ట్రాన్స్ఫర్లను ఏర్పాటు చేయాలని అధికారులను పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అధికారులను ఆదేశించారు. బుధవారం నాడు హైదరాబాద్ లోని డా. బీఆర్. అంబేద్కర్ సచివాయంలో మంత్రి జూపల్లి కృష్ణారావు.. విద్యుత్ శాఖ ఉన్నతాధికారులతో కొల్లాపూర్ నియోజకవర్గంలో నెలకొన్న విద్యుత్ సమస్యలు, విద్యుత్ అభివృద్ధి పనులపై సుధీర్ఘ సమీక్ష నిర్వహించారు. వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు, లైన్ల నిర్మాణం, పవర్ ట్రాన్స్ఫార్మర్ల సామర్థ్యం పెంచడం, విద్యుత్తు ఉప కేంద్రాల్లో అదనపు ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేయడం, పాత ట్రాన్స్ఫార్మర్ల సామర్థ్యం పెంచడం, పలు విద్యుత్తు ఉప కేంద్రాల్లో సామర్థ్యం పెంచడం, కొత్తగా విద్యుత్తు ఉప కేంద్రాల ఏర్పాటు తదితర అంశాలపై మంత్రి అధికారులకు



దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు , మాట్లాడుతూ....... నియోజకవర్గంలో వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు, స్తంభాలు, వైర్లు, ట్రాన్స్ఫార్మర్ల కోసం రైతులు ఇబ్బంది పడుతున్నట్లు తన దృష్టికి వచ్చిందని తెలిపారు. దరఖాస్తు చేసిన రైతులందరికీ విద్యుత్ లైన్, వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు, ట్రాన్సఫార్మర్లు యుద్ధప్రాతిపాదికన ఏర్పాటు చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నియంత్రికలను ఏర్పాటు చేసి లో- హై వోల్టేజ్ సమస్యలు లేకుండా రైతులకు నిరాంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని చెప్పారు. వెంటనే సమస్యలు పరిషారమయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. సబ్‌స్టేషన్‌లలో ఇబ్బందులు తలెత్తవద్దని, అవసరమైన చోట కొత్త గా సబ్‌స్టేషన్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపాలన్నారు. విద్యుత్ పోల్స్, ట్రాన్సఫార్మర్లు, వైర్లు ఎక్కడ అవసరం ఉన్నా అధికారులు వెంటనే బింగించాలన్నారు. దీనిపై ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేయాలన్నారు.వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు, స్తంభాలు, వైర్లు, కొత్త లైన్లు, ట్రాన్సఫార్మర్లు, సబ్ సబ్ స్టేషన్ల ఏర్పాటు, విద్యుత్ లైన్ల మరమ్మతులపై ప్రత్యేక దృష్టి సారించి త్వరితగతిన వాటిని పూర్తి చేయాలని తదుపరి సమీక్ష నాటికి అధికారులంతా పూర్తి సమాచారంతో రావాలని ఆదేశించారు.

ప్రజల నుంచి ఫిర్యాదులు వచ్చినప్పుడు సమస్యను తక్షణమే పరిష్కరించే విధంగా చొరవ చూపాలని చెప్పారు. అలాకాకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కొల్లాపూర్ పట్టణంలోని 100 పడకల ఆసుపత్రిలో విద్యుత్ సరఫరాలో తరచు సమస్యలు తలెత్తుతున్నాయని, కరెంట్ కోతలు ఉన్నాయని, దీని వల్ల రోగులు ముఖ్యంగా డయాలసిస్ పేషంట్లు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ సమస్యను అధిగమించేందుకు కొత్త విద్యుత్ లైన్ ను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. మల్లేశ్వరంలో కొత్త విద్యుత్ లైన్ ఏర్పాటు చేయాలన్నారు.ఈ సమీక్షలో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ సీఎండీ ముషారఫ్ ఫరూఖీ అలీ, ఎస్.ఇ, డీఈలు, తదితరులు పాల్గొన్నారు.

# తహశీల్దార్ ఎదుట ఇద్దరు బైండోవర్




లక్షెట్టిపేట, జులై 18 (వుదయం ప్రతినిధి) అనవసరంగా డయల్ 100 కు ఫోన్ చేసి పోలీసు విధులను ఆటంకం కలిగించిన లక్షెట్టిపేట మండలం పాత కొమ్ముగూడెం గ్రామానికి చెందిన ఇద్దరిని తహసిల్దార్ ఎదుట బైండోవర్ చేయడం జరిగిందని ఎస్ ఐ సురేష్ బుధవారం తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. పాత కొమ్ముగూడెం గ్రామానికి చెందిన కారుకూరి మల్లేష్, దానిశెట్టి సతీష్ అనే ఇద్దరు ఎలాంటి సమస్య లేకున్నా డయల్ 100 కు ఫోన్ చేసి పోలీస్ విధులకు ఆటంకం కలిగిస్తుండడంతో ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకొని లక్షెట్టిపేట తహసిల్దార్ దిలీప్ కుమార్ ముందు బైండోవర్ చేయడం జరిగిందని తెలిపారు. ఎవరైనా అనవసరంగా డయల్ 100 కు కాల్ చేస్తే శాఖపరమైన తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ తెలిపారు.